తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం
17 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# అంతా రామ మయం.. అంతటా రామనామ స్మరణ

## సీతా రాముల పెళ్లికి సర్వం సిద్ధం.!



- నిర్వహణకు రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాట్లు పూర్తి
- సర్వాంగ సుందరంగా మిథిలా మండపం
- విద్యుత్ దీపాలతో వెలిగిపోతున్న దేవాలయం
- నక్సల్స్ ప్రభావం వల్ల 2 వేల మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం
- కోడ్ అడ్డంకితో సీఎం రాక అనుమానమే.!

**ఖమ్మం జిల్లా (జనంసాక్షి):** భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణానికి శ్రీరామ దివ్య క్షేత్రం ముస్తాబవుతోంది. నేడు జరిగే శ్రీ రామనవమి కోసం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో రూ. 3కోట్ల వ్యయంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. రామాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీ సీతారాముల కల్యాణం జరిగే మిథిలా కళ్యాణ మంటపాన్ని సుందరంగా అలంకరించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు దేశ నలు మూలల నుంచి వచ్చే ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక సెక్టార్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్ ఉండటంతో ఈ సారి స్వామి వారి కల్యాణానికి ముఖ్యమంత్రి వచ్చే వీలు లేనట్లు తెలుస్తోంది. కల్యాణానికి, పట్టాభిషేకానికి రాష్ట్ర స్థాయి అధికారులతో పాటు గవర్నర్ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. లోక కళ్యాణార్ధం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ రామ దివ్య క్షేత్రంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి భద్రాద్రి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, దేవస్థాన ఈవో రమాదేవి,

మిగతా 2లో..

# మర్రిగూడ ఎంపీపీ ఎవరు? ఉత్కంఠకు తెరపడనుందా నేడు?

- మర్రిగూడ ఎంపీపీ నీ ప్రకటించనున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- ఎవరు ఎంపీపీ అన్నదానిపై తీవ్ర ఉత్కంఠ రేపుతున్న మర్రిగూడ మండల రాజకీయం?
- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న తిరుగండ్లపల్లి, శివన్నగూడెం, అంతంపేట ఎంపీటీసీలు
- ఎమ్మెల్యే మద్దతు తనకే ఉందంటున్న గండికోట!
- గండికోట కె ఎంపీపీ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి

వార్తా 2లో..







## సీఎస్ శాంత కుమారికి ఘన స్వాగతం పలికిన కలెక్టర్..

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 16 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- శ్రీ రామనవమి పండుగ నేపథ్యంలో భద్రాచలం వెళ్లేందుకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారిని బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పూలమొక్కను అందించి ఘనస్వాగతం పలికారు. ఆమెతో పాటు సమాచార, దేవాదాయశాఖ కమీషనర్ హనుమంతరావు, ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, ఎస్ పి రోహిత్ రాజ్ లు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ఆమె పోలీసు గౌరవవందనం స్వీకరించి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి బయలుదేరి వెళ్లారు.



# అంతా రామ మయం.. అంతటా రామనామ స్మరణ

## సీతా రాముల పెళ్లికి సర్వం సిద్ధం..!



గ్రామ పంచాయతీ అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బీ వివిధ శాఖల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.దేవాదాయ శాఖ రూ. 2.88కోట్లు, గ్రామ పంచాయతీ రూ. 26 లక్షలు, ఆర్ అండ్ బీ, ఆర్ డబ్ల్యూఎస్, వివిధ ప్రభుత్వ శాఖల నుంచి మొత్తం రూ.3 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్వామి వారి కళ్యాణానికి జరిగే ఏర్పాట్ల కోసం అధికార యంత్రాంగమంతా గడిచిన వారం రోజులుగా కంటిపై కునుకు లేకుండా పని చేస్తున్నారు. రాములోరి కళ్యాణానికి దేశ నలు మూలల నుంచి లక్ష మందికిపైగా భక్తులు వస్తారనే అంచనాతో జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను అధికారులు చేపట్టారు. ఇప్పటికే రామాలయ ప్రాంగణానికి రంగులు దిద్ది సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. విద్యుత్ అలంకరణలతో రామాలయ ప్రాంగణమంతా శోభాయమానంగా వెలుగొందుతోంది. సీతారాముల కళ్యాణం జరిగే మిథిలా కళ్యాణ మంటపానికి తుది మెరుగులు సైతం దిద్దారు. కళ్యాణం వీక్షించేందుకు కళ్యాణ మంటపంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులకు ప్రత్యేక సెక్టార్లను ఏర్పాట్లు చేశారు. కళ్యాణం వీక్షించే భక్తులు ఇబ్బందులకు గురి కాకుండా సెక్టార్లలో సీతారాముల కళ్యాణానికి వచ్చే భక్తులకు అందించేందుకు దేవస్థానం అధికారులు 250 క్వింటాళ్లతో రెండున్నర లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లను సిద్ధం చేశారు. స్వామి వారి కళ్యాణ క్రతువు పూర్తయిన వెంటనే దేవస్థానం అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో వీటిని భక్తులకు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. తలంబ్రాల ప్యాకింగ్ కు సంబంధించిన ప్రక్రియ కూడా పూర్తయింది. ముత్యాలతో కూడిన తలంబ్రాలను ఈ సారి కార్గో, పోస్టల్ శాఖల ద్వారా పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కళ్యాణానికి వచ్చే ప్రతి భక్తునికి తలంబ్రాల ప్యాకెట్లను అందించేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. గోదావరి బ్రిడ్జి నుంచి రామాలయం ప్రాంగణం వరకు ప్రతి జంక్షన్లో తలంబ్రాలు అందించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అదే విధంగా స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు అందించేందుకు రెండున్నర లక్షల లడ్డు ప్రసాద పాకెట్లను సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం 8 చోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. 256 మరుగుదొడ్లను 14చోట్ల ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా భద్రాచలం పట్టణాన్ని 15జోన్లుగా విభజించి 300 మంది సిబ్బందితో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.శ్రీ సీతారాముల కళ్యాణానికి దేశ నలు మూలల నుంచి విచ్చేసే వీఐపీలు, వీవీఐపీల కోసం అధికారులు భారీ పోలీసు బందోబస్తు చేపట్టేందుకు సన్నాహాలు చేశారు. స్వామి వారి కళ్యాణానికి దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు హాజరయ్యే అవకాశాలు ఉండటంతో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దున ఉన్న ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాలు చురుకుగా సాగుతున్న నేపథ్యంలో 2 వేల మంది పోలీసులతో బందోబస్తు చేపట్టేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు కసరత్తు చేశారు. అలాగే సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్టుల కార్యకలాపాలన..

**క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే సరి..!**

భద్రాచల పుణ్య క్షేత్రంలో నేడు కన్నుల పండుగగా జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు విచ్చేసే భక్తుల సౌకర్యం కోసం భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ రామ నవమి రోజున వివాహ మహోత్సవంతో పాటు మరుసటి రోజున జరిగే పట్టాభిషేక ఉత్సవాలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు పోలీసు అధికారులతో ఎస్పీ ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పర్యవేక్షణ జరుపుతున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. సుమారుగా 2000 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎస్పీ తెలియజేశారు. భక్తుల కోసం పార్కింగ్ స్థలాలు, లడ్డూ కౌంటర్లు, సెక్టార్ల వివరాలను తెలియజేస్తూ జిల్లా పోలీసుల తరపున ప్రత్యేకంగా ఒక QRకోడ్ ను, అదేవిదంగా ఆన్లైన్ లింకు (https://bhadrachalam.netlify.app ) ను రూపొందించడం జరిగిందని తెలిపారు. కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.శ్రీ రామనవమి ఉత్సవాల సందర్భంగా రెండు రోజుల పాటు అంటే 16,17 తేదీల్లో భద్రాచలం విచ్చేసే భక్తుల రద్దీ దృష్ట్యా భారీ వాహనాలు, గూడ్స్ వాహనాలు, ఇతర పెద్ద వాహనాలను పట్టణంలోకి రాకుండా నిషేధించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు. భారీ గూడ్స్ వాహనాలు అత్యవసరమైతే తప్ప పట్టణంలోకి రాకుండా పోలీసు వారి ఆంక్షలను గమనించాలని కోరారు. కళ్యాణం, పట్టాభిషేకం కార్యక్రమాల సందర్భంగా మిథిలా స్టేడియం చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు విధించే అవకాశం ఉన్నందున ఈ విధమైన నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచించారు. రెండు రోజుల పాటు భద్రాచలం పట్టణానికి విచ్చేసే భక్తులు, వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

### మర్రిగూడ ఎంపీపీ ఎవరు? ఉత్కంఠకు తెరపడనుందా నేడు?

మర్రిగూడ, ఏప్రిల్ 17, జనంసాక్షి: మర్రిగూడ మండల ఎంపీపీ ఎవరు? అన్న దానిపై మర్రిగూడ మండలంలో రాజకీయ పార్టీలలో తీవ్రంగా చర్చ జరుగుతుంది, గతంలో మర్రిగూడ మండల ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎంపీపీ అయిన తర్వాత బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది, మర్రిగూడ మండలంలో 11 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి, 5 మంది బిఆర్ఎస్ ఎంపీటీసీలు తిరుగండ్లపల్లి, ఎర్రగండ్లపల్లి, దామర భీమనపల్లి, అంతంపేట, నామాపురం ఉన్నారు, 6 మంది కాంగ్రెస్ ఎంపీటీసీలు వట్టిపల్లి, మర్రిగూడ, లెంకలపల్లి, రాంరెడ్డి పల్లి , శివన్నగూడ,ఖుదాబక్ష్ పల్లి లలో వట్టిపల్లి ఎంపీటీసీ మెండు మోహన్ రెడ్డి నీ ఎంపీపీగా ఎన్నుకోవడం జరిగింది, మొదటగా శివన్నగూడెం ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు, తర్వాత జరిగిన పరిణామాల వల్ల ఉప ఎన్నికలలో మర్రిగూడ, లెంకలపల్లి ఎంపిటిసిలు బిఆర్ఎస్ లో చేరారు, మొత్తం బిఆర్ఎస్ ఎంపీటీసీలు 9 మంది, కాంగ్రెస్ 2 ఎంపీటీసీలు కాగా బిఆర్ఎస్ నుండి 6 మంది కాంగ్రెస్ నుండి 2 మొత్తం 8 మంది కలిసి ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానాన్ని పెట్టడంతో తీర్మానం నెగ్గింది, కాకపోతే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, ఇప్పుడు కూడా కాంగ్రెస్ కు3 ఎంపీటీసీలు మాత్రమే ఉన్నారు, బిఆర్ఎస్ 8 మంది ఎంపీటీసీలు ఉన్నారు, చక్రం తిప్పుతున్న గండికోట రాజమణి హరికృష్ణ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారని, ఎమ్మెల్యే ఎంపీపీ ఎన్నికపై తనకు స్పష్టమైన హామీ ఇచ్చారని బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు విశ్వసనీయత సమాచారం, తిరుగండ్లపల్లి, శివన్నగూడెం, అంతంపేట ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలుస్తుంది, ఎంపీపీ తనదేనని తిరుగండ్ల పల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ ధీమా వ్యక్తం చేశారు, ఒకవేళ కాంగ్రెస్ ఎంపీటీసీలు ఒప్పుకోకపోతే మళ్లీ బిఆర్ఎస్ ఎంపీపీ అవుతారని ఆయన అనడం మెరుపు?

# కల్లూరులో షార్ట్ సర్క్యూట్ తో అంగళ్ళు దగ్ధం..: సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం

కల్లూరు ఏప్రిల్ 16(జనం సాక్షి)

కల్లూరు పట్టణంలోని సత్తుపల్లి రహదారి వైపున పలు దుకాణాల్లో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగి పండ్ల దుకాణం, తో పాటు సమీపాన ఉన్న కూల్డ్రింక్స్ , అండ్ గాలి మిషన్ టైర్ల షాపు, పూర్తిగా దగ్ధమైనాయి. ఈ ప్రమాద ఘటనలో సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. కల్లూరు పట్టణంలో సత్తుపల్లి వెళ్లే రహదారి వైపున వినాయక ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపు సమీపాన షేక్ నజీర్ పాషా వివిధ రకాల అరటి పండ్లు, కర్బూజా, యాపిల్, దానిమ్మ, పుచ్చకాయలు, ఖర్జూర, డ్రై ఫ్రూట్స్ అమ్మకం దుకాణం నిర్వహిస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. పండ్ల దుకాణానికి ఆనుకొని పట్టణానికి చెందిన ఆకుల ప్రసాద్ అతని కుటుంబ సభ్యులతో కలిసి టైర్ల పంచర్లు కూల్ డ్రింక్స్ స్పేర్ పార్ట్స్ షాపు నిర్వహిస్తున్నాడు, దీనికి ఆనుకొని జీవనోపాధి కోసం నెహ్రూ అనే వ్యక్తి ఇనుప వస్తువులకు సంబంధించి కొలిమి దుకాణం నిర్వహిస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో షాపులుదగ్ధమవుతున్న దృశ్యాన్ని చూసిన స్థానికులు షాప్ యజమానులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అప్పటికే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంభవించడంతో పండ్ల దుకాణం తో పాటు సమీపంలో ఉన్న దుకాణాలు కాలిపోతున్న దృశ్యం కంటపడింది. దీంతో అవాక్కైనా నజీర్ పాషా, చుట్టుపక్కల వారు విద్యుత్ శాఖ అధికారులకు, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సత్తుపల్లి నుంచి అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలను.పూర్తిగా ఆర్పి వేశారు . ఈ ప్రమాదంలో పండ్ల షాపు ,టైలర్ షాపు పూర్తిగా దగ్ధం కాగా కొలిమి షాపు కాలిపోయింది. పండ్ల షాప్ నిర్వాహకులు నజీర్ పాషా కుటుంబ సభ్యులు రోధిస్తూ సుమారు 43వేల రూపాయల నగదు, అన్ని రకాల ఫ్రూట్స్ 1,50,000 వరకు ప్రమాదంలో కాలిపోయినట్లు తెలిపారు. కూల్ డ్రింక్ అండ్ షాప్ నిర్వాహకులు కూలర్లు గాలిమోటర్లు, స్పేర్ పార్ట్స్ టైర్లు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. కొలిమి షాపు నిర్వాహకులు 50 వేల రూపాయల వరకు నష్టం జరిగిందని చేతివృత్తిపై ఆధారపడి.జీవించే వాడినని తాను ఉపాధి కోల్పోవాల్సి వచ్చిందని వాపోయాడు. ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులు ప్రభుత్వపరంగా ఆర్థికంగాతమ కుటుంబాలను ఆదుకొని జీవనోపాధి కల్పించాలని బాధితులు వేడుకుంటున్నారు.ప్రమాద సంఘటన సమాచారాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మట్ట రాగమై బాధితులను చరవాణి ద్వారా పరామర్శించి. రెవెన్యూ అధికారులకు సంఘటనా స్థలం చేరుకొని నష్టం అంచనా వేయాలని ,బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖ సంబంధించిన గిర్దావర్లు షేక్ అన్వర్, కె స్టాలిన్లు సిబ్బందితో చేరుకొని సంఘటన స్థలం పరిశీలించి పంచనామా నిర్వహించి ఆస్తి నష్టం అంచనా వేశారు. షార్ట్ సర్క్యూట్ తో షాపులు దగ్ధం సమాచారం అందుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంఘటన స్థలం చేరుకొని ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించారు. బాధితులను ఓదార్చి ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బాధిత కుటుంబాలకు రెవెన్యూపరంగా





ఆదుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మట్టా దయానందంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, పసుమర్తి చందర్ రావు, ఏనుగు సత్యంబాబు, బొల్లం రామారావు, మట్టా రామకృష్ణ , ఆలకుంట నరసింహారావు, ఇమ్మినేని ప్రసాద్, పాప బత్తిన నగేష్, భూక్యా శివకుమార్ నాయక్, షేక్ యాకూబ్ అలీ, కాంతారావు, గురవయ్య, ఎండి అయూబ్, షేక్ తురాబ్ అలి,తదితరులు ఉన్నారు.

# ఏప్రిల్ 18 నుండి నామినేషన్ల స్వీకరణ




నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 16,(జనం సాక్షి) లోకసభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల18న నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు, ఆ రోజు నుండే నామినేషన్ల స్వీకరణ ఉంటుందని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ లోక సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు.మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల18 వ తారీఖు నుండి 25వ తారీకు వరకు ఉదయం11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నల్గొండ కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. సెలవు దినాలలో లో నామినేషన్ల స్వీకరణ ఉండదని,పోటీ చేసే అభ్యర్థులు ఫామ్ 2ఎ లో అన్ని వివరాలను పూరించి నామినేషన్ దాఖలు చేయాలని తెలిపారు. ఒక అభ్యర్థి నాలుగు షెట్ల వరకు గరిష్టంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చని వెల్లడించారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు జనరల్ అభ్యర్థులు 25 వేల రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలని,ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 12,500 రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ తో పాటు, కుల ధృవీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. గుర్తించిన రాజకీయ పార్టీల అభ్యర్థులను ఒకరు ప్రతిపాదిస్తే సరిపోతుందని, గుర్తింపు పొందని రాజకీయ పార్టీ, అలాగే స్వతంత్ర అభ్యర్థులను మాత్రం పదిమంది ప్రతిపాదించవలసి ఉంటుందన్నారు.నామినేషన్ తో పాటు ఫామ్-26 ద్వారా ఆఫిడవిట్ దాఖలు చేయలని,ఈ అఫిడవిట్లో విద్యార్హతలు, కేసులు , క్రిమినల్ యాంటిసిడెన్స్ తప్పనిసరిగా పొందుపరచాలని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థి 25 సంవత్సరాలు వయసు కలిగి. ఉండి, భారతీయుడై ఉండలని, ఏదైనా నియోజకవర్గము నుండి ఓటరుగా నమోదయి ఉండాలని ,అయితే సంబంధిత రిటర్నింగ్ అధికారి నుండి ఆ విధంగా ధ్రువపత్రాన్ని తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ కి ముందే ఎన్నికల ఖర్చు నిర్వహణ కోసం ఏదేని జాతీయ బ్యాంకులో బ్యాంకు ఖాతా తెరవాలని,నామినేషన్ వేసే ముందు బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలన్నారు. నల్గొండ లోకసభ నియోజకవర్గంలో 2061 పోలీస్ స్టేషన్లో 17 లక్షల 22,521 మంది ఓటర్లు ఉన్నారని,వీరిలో 18-19 వయసు గ్రూపు వాళ్ళు 60116 మంది ఓటర్లు ఉండగా,85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్స్ 9587 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు.ఈ సీనియర్ సిటిజన్స్ కి హెూం వోటింగ్ సదుపాయం కల్పించామని చెప్పారు. వీరితో పాటు పిడబ్ల్యుడి ఓటర్స్ 33865 మంది,736 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా 100 మీటర్ల పరిధిలో ఇతరులకు అనుమతి ఉండదని. అభ్యర్థి తో పాటు మరో నలుగురు వ్యక్తులు, మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని అన్ని టీమ్స్ నోడల్ ఆఫీసర్స్ సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. ఆన్లైన్లో అయితే సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని, ఆఫ్లైన్లో అయితే 6 ఏ ఆర్ ఓ కార్యాలయాలలో అనుమతులు తీసుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ, ఇప్పటివరకు 9.18 కోట్ల విలువగల నగదు , మద్యం,ఆభరణాలు సీజ్ చేశామని, 3 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులు వాడపల్లి నాగార్జునసాగర్ అడవిదేవులపల్లిలో ఏర్పాటు చేసి తనిఖీ పటిష్టం చేశామన్నారు. వీటితోపాటు ఇంటర్ డిస్టిక్ చెక్ పోస్ట్ ల ను ఏర్పాటు చేశామని,ఎక్కడ ఏ చిన్న అనుమానం వచ్చినా తనికి చేసి కేసులు నమోదు చేస్తున్నామని,ఇప్పటివరకు 184 కేసులలో నగదు ఆభరణాలు వంటివి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మీడియా నోడల్ అధికారి,పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు,కేంద్ర ప్రభుత్వ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వరరావు, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు.వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

## నామినేషన్ల స్వీకరణకు నియమించబడిన
# సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలి




నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 16,(జనంసాక్షి) లోక సభ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన సిబ్బంది అందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు.మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన లోకసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాంబర్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన అధికారులు,సిబ్బందితో సమావేశమయ్యారు.నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించే ప్రక్రియలను ఒక్కో సిబ్బంది తో వారు చేయవలసిన విధులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు సమర్పించే బ్యాంకు ఖాతా,ఫోటోగ్రాఫ్, ప్రతిపాదకులు తదితర అంశాలకు సంబంధించి సూచనలు చేశారు.నామినేషన్లకు సంబంధించి సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నామినేషన్ల కోసం ప్రత్యేకించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు ఎన్నికల సంఘానికి పంపించే నివేదికలు జాగ్రత్తగా పరిశీలించి పంపించాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ లోకసభ ఎన్నికల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్,ఎన్నికల అనుమతులను ఇచ్చే సువిధ విభాగం,ఎన్నికల వ్యయనిర్వహణకు ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ విభాగాలను తనిఖీ చేసి ఆయా టీముల పని తీరును పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పై
## కేసు నమోదు చేసి సీజ్ చేసిన ఎస్ఐ రామ్మూర్తి



కొండమల్లేపల్లి ఏప్రిల్ 16 జనం సాక్షి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం రెవెన్యూ, మైనింగ్ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు పొందకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 06.00 గంటల సమయం పట్టణ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసి టాక్టర్ ను సీజ్ చేసినట్టు తెలిపారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్ యజమానులు ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## శ్రీరామనవమి ఆహ్వానం
# శ్రీరామచంద్రమూర్తి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండి,
## ప్రజలంతా సిరి సంపదలతో సుఖసంతోషాలతో ఉండాలి
## గాజుల ఆంజనేయులు అధ్యక్షులు శ్రీ కోదండ రామాలయం దేవరకొండ




దేవరకొండ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరగబోతున్నాయని ఆలయ కార్యవర్గ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు తెలిపారు. బుధవారం ఉదయం శ్రీరామ రక్ష హెూమము , మధ్యాహ్నం శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి వారి తిరు కళ్యాణ మహెూత్సవం,గురువారం ఉదయం అమ్మవారి కుంకుమ అర్చన కార్యక్రమం,గురువారం సాయంత్రం స్వామివారి పుష్ప రథోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం స్వామివారి సహస్ర నామార్చన రాత్రి శ్రీ స్వామివారి పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బోడిగే రవీందర్ గౌడ్,కోశాధికారి వనపర్తి మురళి,ఉపాధ్యక్షులు కుప్పిరెడ్డి మాధవరెడ్డి, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం షాపు యజమానుల బెల్ట్ దందా
# ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే వ్యాపారమా ?



గుండాల ఏప్రిల్ 16 (జనం సాక్షి) : యాదాద్రి జిల్లా గుండాల మండలంలో ఉన్న రెండు వైన్ షాపులు యజమానులు సిండికేట్ దందా నడుపుతున్నారు అధిక లాభాలు అర్జించేందుకు బెల్టు షాపుల నిర్వాహకులతో ఒప్పందం చేసుకున్నట్లుగా సమాచారం మండల కేంద్రంలోని మద్యం షాపు యజమానులు లిక్కర్ పై స్టిక్కర్లు అంటించి గ్రామాలలోని బెల్ట్ షాపుల నిర్వాహకులకు తమ షాపులోనే మద్యం కొనుగోలు చేయాలని నిబంధన పెట్టి, గ్రామాలలోని మద్యం షాపుల యజమానుల బెల్టు షాపులను తనిఖీ చేసి వేరే మద్యం షాపుల నుండి ఒకవేళ మద్యం కొనుగోలు చేస్తే వేరే స్టిక్కర్లు ఉన్నట్లయితే మద్యం షాపు యజమానులు, బెల్టు షాపుల నిర్వాహకులను పట్టుకొని బెదిరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి మద్యం షాపు యజమానులు, బెల్ట్ షాపు నిర్వాహకులకు బీరుపై రూ. 10, క్వార్టర్ పై రూ.15 అదనంగా వసూలు చేస్తున్నారని, గ్రామాలలోని బెల్ట్ షాపు నిర్వాహకులు మద్యం ప్రియుల నుండి బీరుపై రూ.50, క్వార్టర్ పై రూ.40 అదనంగావసూలు చేస్తున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు ప్రభుత్వం బెల్ట్ షాపుల నిర్వహణను ఎత్తిస్తామని చెప్పినప్పటికీ ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా ,తనిఖీలు నిర్వహించకుండా, చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు మండల వ్యాప్తంగా వెలువెత్తుతున్నాయి.



## ప్రతి కార్యకర్త కథానాయకులై పనిచేయాలని.,

### మొహమ్మద్ అబ్దుల్ సత్తార్ సీనియర్ బిఆర్ఎస్ ఉద్యమ కార్యకర్త

దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 16

ప్రతి కార్యకర్త కథానాయకులై పనిచేయాలని, బీఆర్ఎస్ గెలుపు కోసం కదం తొక్కాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ కార్యకర్త, బి ఆర్ ఎస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ సత్తార్ తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు సమిష్టిగా పనిచేస్తానని , నాయకత్వం అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తానని వాగ్దానం చేశారు.కొందరు నాయకులు వలస వెళ్లినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం లేదని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని వెల్లడించారు.గెలుపు కోసం కలిసి కట్టుగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అన్నదాతల నుంచి మొదలుకొని ఆటో డ్రైవర్ల దాకా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వెల్లడించారు.



## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి..

### సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు..

చింతపల్లి ఏప్రిల్ 16(జనంసాక్షి)

బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి గెలుపే మా లక్ష్యం పనిచేయాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ సిబ్బంది సాయి చిత్ర పటం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎల్లంకి అశోక్ ,వందనపు ఆంజనేయులు, ఎండీ ఖలేద్, ఉప్పల యాదయ్య, రంజాన్,తదితరులు పాల్గొన్నారు

# కష్టం బారెడు పైకం మూరెడు

- జీ. ఓ ప్రకారం కార్మికులకు జీతాలు చెల్లించాలి..
- అంతా నా ఇష్టం వినకపోతే జీతం కట్
- పాలపొడితో తేనీరు... అన్నంతో అల్పాహారం
- పన్నెండు గంటల పని ఎనిమిది గంటలకు వేతనం చెల్లింపు
- ఎంత మొరపెట్టుకున్న స్పందించని సింగరేణి అధికారులు
- సమస్యల పరిష్కరించకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తాం
- ఆర్ లక్ష్మీనారాయణ




**మణుగూరు, ఏప్రిల్ 16 (జనంసాక్షి):** మణుగూరు సింగరేణి ఉపరితల గనులలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సరైన వసతులు కల్పించడంలో కాంట్రాక్టర్లు విఫలమయ్యారని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మీనారాయణ ఆరోపించారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మణుగూరు సింగరేణి ఓసి టు లో హిందుస్థాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కార్మికులను 12 గంటలు శ్రమ చేయిస్తూ... కేవలం ఎనిమిది గంటల వేతనం కూడా చెల్లించడం లేదని అడిగితే వారి జీతాలను నెలకు రూ 1000 లేదా రూ .2000 చొప్పున కోత విధిస్తూ, ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు. కార్మికులకు పీఎఫ్ ,ఈ ఎస్ఐ ,సౌకర్యం లేదని, ఓ,టీ . (ఓవర్ టైం)చేస్తున్న కార్మికులకు అదనపు వేతనం చెల్లించటం లేదని,కనీసం భోజనం వసతి కూడా లేదని ,అడిగిన కార్మికులపై కక్ష సాధింపు చేస్తున్నారని ఆరోపించారు.

హిందుస్థాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల సమస్యలపై జిఎం జి సుబ్బారావు కు సమస్యలను వివరించినప్పటికీ మూడు నెలలు గడిచిన ఏమాత్రం స్పందన లేదని ...ఇంకా వేధింపులు ఎక్కువయ్యాయని కార్మికుల పట్ల కక్ష సాధింపు దిగుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని ,యాజమాన్యం తన విధానం మార్చుకోవాలని సూచించారు. కార్మికుల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రతి నెల పే స్లిప్ లు ఐదవ తేదీ లోపు జీతాలు ఇవ్వాల్సి ఉండగా, నెలలో ఎప్పుడు పడితే అప్పుడు జీతాలు చెల్లిస్తూ ఒక్కొక్కరికి, ఒక్కో విధంగా జీతంలో కోత విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. ఎండనక వాననక శ్రమిస్తుంటే అందులో కోత విధించి ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కంపెనీలో లేకుండా కొంతమంది పేర్లను చూపిస్తూ.. వారు వేతనాలను కూడా కంపెనీ వారు కాజేస్తూ కంపెనీకి ఆర్థికంగా నష్టం వచ్చే విధంగా చేస్తున్నారని, వారి బర్డెన్ కూడా కార్మికుల మీద పడుతుందని వారు అన్నారు. ఎండలు విపరీతంగా పెరగడంతో కనీసం కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు కూడా ఇవ్వడం లేదని వారు అన్నారు.ఇప్పటికైనా సంబంధిత సింగరేణి అధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ,లేకపోతే ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు (జి.వి), ఉపాధ్యక్షులు ఆదెర్ల సురేందర్, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, హిందుస్థాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఐటియుసి) అధ్యక్షులు అవినాష్ ,కార్యదర్శి జావిద్ తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి..

### పార్లమెంట్ నకరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దూలం వెంకటరమణ, రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి

రామన్నపేట, ఆగస్టు 16 (జనంసాక్షి): నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 17న భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని పార్లమెంట్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దూలం వెంకటరమణ, రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిపి గార్డెన్‌లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. శాసనసభ ఎన్నికల మాదిరిగానే మండల వ్యాప్తంగా 509 బూత్ కమిటీల ద్వారా 800 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపుకై సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఓట్లతో గెలుపు తథ్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ భారీ మెజార్టీ సాధించారని నేడు కూడా గెలుపొందడం ఖాయమని అన్నారు. గతంలో ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కేవలం సోషల్ మీడియా ద్వారానే ప్రచారం చేసుకుంటూ హంగు ఆర్భాటాలకే తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులగా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు గంగుల వెంకట రాజి రెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, మేడి రవిచంద్ర, వనం చంద్రశేఖర్,గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం,బత్తుల కృష్ణ గౌడ్, కూనూరు సాయి కుమార్ గౌడ్, పున్న రమేష్, ఎండి అక్రమ్, సాల్వేర్ లింగం, బండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై బీజేపీ ఇంటింటి ప్రచారం

చింతపల్లి ఏప్రిల్ 16(జనం సాక్షి)

చింతపల్లి మండల కేంద్రంలో 33 ,34, 35, బూత్ లలో కమిటీ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు ఆధ్వర్యంలో బిజెపి ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతపల్లి మండల కోఆర్డినేటర్, కర్నాటి సురేష్ కుమార్ హాజరై ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బూతు స్థాయిలో పార్టీని పటిష్టం చేసి ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్, ఇసి బార్ ఛార్సౌ పార్ అనే నినాదాన్ని ప్రజల వద్దకు తీసుకుపోయి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి 400 సీట్లు గెలిచే లక్ష్యంగా పనిచేయాలన్నారు.నల్గొండ పార్లమెంట్ బిజెపి బలపరిచిన అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి అని అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి స్థానిక బూత్ కమిటీ కోఆర్డినేటర్ చేనమోని రాములు గారు మండల అధ్యక్షులు శివర్ల రమేష్ గారు, ఓబీసీ జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, చింతపల్లి గ్రామ కోఆర్డినేటర్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు కుక్కుడపు రామకృష్ణ సముద్రాల నగేష్, నల్ల శివకుమార్ మోర వెంకటరమణ గడ్డి మహేందర్, నల్ల సైదులు కుందేల శ్రీశైలం తదితర నాయకులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జెడిఎ శ్రావణ్ కుమార్

నాంపల్లి ఏప్రిల్ 16 (జనం సాక్షి)



నాంపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో యాసంగి వరి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జెడిఎ శ్రవణ్ కుమార్ సందర్శించారు. రైతులతో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో పంట అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం చూసుకొని ఎటువంటి తాలు, మట్టి పెళ్ళలు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు నాంపల్లి సాయి కుమార్,అనూష , సెంటర్ ఇన్ ఛార్జ్ గాలెంక ఇందిర రైతులు పాల్గొన్నారు.

# శిరసనగండ్ల జాతరకు ప్రత్యేక బస్సులు

## భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

## రాజీవ్ ప్రేమ్ కుమార్ ఆర్టీసీ డిపో మేనేజర్..



దేవరకొండ ఏప్రిల్ 16 **జనంసాక్షి:** నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలం సిరసనగండ్ల లో గుట్టపై వెలసిన రామాలయం లో వారం రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి జాతరకు భక్తుల సౌకర్యం కొరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.దేవరకొండ బస్ స్టేషన్ నుంచి, మరియు డిండి బస్ స్టేషన్ నుంచి ఈనెల 17వ తేదీ 20వ తేదీ 21వ తేదీ 22వ తేదీలలో ప్రత్యేక బస్సులు నడపనున్నామని, భక్తులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఐపీఎస్ గా సెలెక్ట్ అయిన రావూరి సాయి అలేఖ్య.

## శుభాకాంక్షలు తెలియజేసిన మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య , పోలీస్ సిబ్బంది

మధిర ఆర్.సి ఏప్రిల్ 16. (జనంసాక్షి)
మంగళవారం వెలువడిన యూపీఎస్సీ సివిల్స్ ఫలితాలలో టౌన్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రావూరి ప్రకాషరావు కుమార్తె రావూరి సాయి అలేఖ్య ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు. బోనకల్ మండలం ఎల్ గోవిందపుర%శీ% గ్రామానికి చెందిన రావూరి సాయి అలేఖ్య చిన్నతనం నుండే ఐపీఎస్ కావాలని పట్టుదలతో తల్లిదండ్రుల సహకారంతో ఆల్ ఇండియా లెవెల్ లో 938వ ర్యాంక్ సాధించి ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు.కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 1105 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. గతేడాది మే 28న ప్రిలిమ్స్ నిర్వహించారు. ప్రిలిమినరీ పరీక్షను క్లియర్ చేసిన వారికి సెప్టెంబర్ 15, 16, 17, 23, 24 తేదీల్లో రెండు షిఫ్టుల్లో మెయిన్స్ పరీక్ష నిర్వహించి.. డిసెంబర్ 8న మెయిన్స్ ఫలితాలు విడుదల చేశారు. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 2, ఏప్రిల్ 9 మధ్య వివిధ దశల్లో పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి తాజాగా తుది ఫలితాలు ప్రకటించారు.ఐపీఎస్ గా సెలెక్ట్ అయినా రావూరి సాయి అలేఖ్య కు మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య మరియు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.








# ఐ ఎన్ టిఎస్ ఓ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రభంజనం



హుజూర్ నగర్, ఏప్రిల్ 16 (జనంసాక్షి):
ఐ ఎన్ టిఎస్ ఓ ఒలంపియాడ్ ఫలితాలలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రభంజనం సృష్టించిందని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఐ ఎన్ టిఎస్ ఓ ఒలంపియాడ్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను, మెడల్స్ ను, మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఎనిమిదవ తరగతి విద్యార్థి కస్తూరి నాగ జయంత్ లెనోవా లాప్ టాప్ ను గెలుపొందగా, ఏడో తరగతికి చెందిన హర్షిత లక్ష్మి లెనోవా ట్యాబ్ ను సాధించారు. మూడవ తరగతి చెందిన మానస్ అరవింద్, ఐదో తరగతికి చెందిన శ్రీజ స్మార్ట్ వాచ్ లను, ఎనిమిదో తరగతికి చెందిన సత్య శ్రీ లంచ్ బాక్స్ సెట్ ను గెలుచుకున్నారు. ఐదుగురు విద్యార్థులు లంచ్ బాక్స్ లను, ఏడుగురు విద్యార్థులు కంపాక్షులను, మరో 23 మంది హెూలో గ్రాఫిక్ పౌచులను సాధించారు. 31 జామెంట్రీ బాక్స్, 47 గోల్డ్ మెడలు సాధించారు. విద్యార్థులు చిన్న తరగతుల నుంచే పోటీ పరీక్షల్లో పాల్గొనే విధంగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, ఇన్చార్జులు శ్రీనివాసరెడ్డి, నాగ కన్య, నాగమల్లేశ్వరి, నగేష్, రామకృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, గోవర్ధన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నాటక రంగానికి ప్రాణం పోస్తున్న శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్




మధిర:ఆర్.ఏప్రిల్ 16.
(జనంసాక్షి)
అంతరించిపోతున్న కళలకు ప్రాణం పోస్తూ నేటి ఆధునిక సమాజానికి నాటక రంగం యొక్క గొప్పదనాన్ని వివరిస్తూ కళాకారులను కళామితల్లి ముద్దుబిడ్డలుగా తీర్చిదిద్దుతున్న ఖమ్మం జిల్లా మధిర మండలం మాటూరు పేట శ్రీ సీతారామాంజనేయ కళా పరిషత్ వ్యవస్థాపకులు గడ్డం సుబ్బారావు కృషి, పట్టుదల, స్ఫూర్తి, ఎంతో గొప్పది. గతంలో నాటక రంగానికి ప్రజల్లో ఎంతో ఆదరణ ఉండేది. నేటి ఆధునిక యుగంలో నాటక రంగం కుషించిపోతుంది. ఇటువంటి తరుణంలో ప్రతి సంవత్సరం శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ద్వారా నాటక పోటీలను నిర్వహించి నాటక రంగానికి ప్రాణం పోస్తూ, నేటి తరానికి నాటకాన్ని పరిచయం చేస్తున్న శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ను ఖమ్మం జిల్లా మధిర మండలం మాటూరు పేటలో గడ్డం సుబ్బారావు ఆధ్వర్యంలో 2013లో ఏర్పాటు చేశారు. 2014 నుండి మధిర వేదికగా ప్రతి సంవత్సరము రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణికం, సాంఘికం, జాన పదం పోటీలను నిర్వహిస్తూ కళలను ప్రోత్సహిస్తున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలకు మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు హాజరై నాటక రంగం యొక్క గొప్పతనం వివరించేవారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రతి సంవత్సరం మధిరలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కళాకారుల వన భోజనాలను ఏర్పాటుచేసి ఉత్తమ కళా ప్రదర్శన చేసిన కళాకారులను అవార్డులతో సత్కరించేవారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 16న తెలుగు నాటక దినోత్సవం సందర్భంగా నాటక పోటీలను ఏర్పాటు చేసి శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ద్వారా బహుమతులు అందజేసేవారు. రాష్ట్ర రంగస్థల సమాఖ్య అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ సహకారంతో శ్రీ సీతా రామాంజనేయ కళాపరిషత్ వ్యవస్థాపకులు గడ్డం సుబ్బా రావు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించిన నాటక పోటీలకు దాదాపు 200 మం ది కళాకారులు హాజరై పోటీలు పడి నటించేవారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎంపీ నామ నాగేశ్వరరావు ,జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు హాజరై కళాకారులను సన్మానించేవారు. నేటి యువతరానికి నాటక రంగాన్ని పరిచయం చేసేందుకే ప్రతి సంవత్సరం శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో నాటక పోటీలు నిర్వహించి కళాకారులను ప్రోత్సహించడం జరుగుతుందని కళా పరిషత్ వ్యవస్థాపకులు గడ్డం సుబ్బారావు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు గతంలో పాలకులు అధికారులు నాటక రంగాన్ని ఉపయోగించుకునే వారన్నారు. ప్రస్తుతం నాటక రంగానికి ప్రాధాన్యత తగ్గటం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కూడా నాటక రంగాన్ని ప్రోత్సహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు తన తుది శ్వాస వరకు కళామతల్లికి సేవ చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కళామతల్లి ముద్దుబిడ్డ గడ్డం సుబ్బారావు తెలిపారు.

# ఏ జి హెచ్ ఎస్ హాస్టల్ నందు ఉచిత కంటి పరీక్షలు..





మణుగూరు, ఏప్రిల్ 16 (జనంసాక్షి): మణుగూరు పట్టణంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ హాస్టల్లో విద్యార్థినులకు మంగళవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్ సమీపంలో ఉన్న ఏ జి హెచ్ ఎస్ హాస్టల్ నందు డాక్టర్ గోపీలాల్, నేత్ర వైద్యాధికారి జి. సంజీవరావు ఆధ్వర్యంలో 123 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి ముగ్గురు కి కళ్ళ జోళ్ళు ఇవ్వడం జరిగింది. కొంతమంది కంటి సమస్యలు ఉన్నవారికి చుక్కల మందు ఔషధాలు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... మనిషికి అత్యంత ప్రధానమైనది నేత్రాలు వాటిని ఎంతో జాగ్రత్త చూసుకోవాలి. విటమిన్స్ పుష్కలంగా ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి దీంతోపాటు పండ్లు చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి కంటికి ఎక్కువ విశ్రాంతి కల్పించాలి. ప్రతిరోజు 6 నుంచి 8 గంటలు నిద్ర పోవాలి. రోజు శరీరానికి అవసరమైన తాగునీటిని తప్పక తీసుకోవాలి. ఈ వైద్య శిభిరం లో ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మి, అర్ బి ఎస్ కె. వైద్య సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు .

## కొండమల్లేపల్లి మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

### ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి ఏప్రిల్ 16 జనంసాక్షి : కొండమల్లేపల్లి మండల ప్రజలకు ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ భద్రాద్రిలో సీతారాముల కల్యాణ వేడుకలు కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందన్నారు ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి మహోన్నత ప్రజా పాలకుడు శ్రీరాముడు అని కొనియాడారు లోకకల్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్రబంధం అజరామరమైందని, భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమైనదని వారు పేర్కొన్నారు సీతారాముల ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలన్నారు ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని సీతారామచంద్రులను వారు ప్రార్థించారన్నారు శ్రీరామచంద్రునికి సకల గుణాభిరాముడనే పేరుందని పితృవాక్య పరిపాలకుడిగా, ఏకపత్నీవ్రతునిగా, ప్రజా పరిపాలకుడిగా, సోదరునిగా, తండ్రిగా, యుద్ధవీరునిగా ఖ్యాతి గడిచిన శ్రీరాముడు ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచిన దేవదేవుడు మన శ్రీరామచంద్రమూర్తి అని అన్నారు అందుచేతనే ఆయన కల్యాణం లోక కళ్యాణం అయిందన్నారు శ్రీరామనవమి సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు బాగా పడి రైతులు సంతోషంగా ఉండాలని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ఓటమికి జిల్లా అధ్యక్షుని పోకడలే కారణం

కారేపల్లి, ఏప్రిల్ 16 (జనంసాక్షి) : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు ఒంటెద్దు పోకడలలే కారణమని కారేపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు ఆరోపించారు. మంగళవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ తాతా మధు విధానాలు నచ్చక అనేక మంది బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీలు మారుతున్నారని దీనిని రాష్ట్ర నాయకత్వం గమనించాలనికోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తాతా మధు చేసే పనులతో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఓడిపోక తప్పని పరిస్థితి ఉందన్నారు. ఎంపీగా నామా నాగేశ్వరరావు గెలుపును అడ్డుకోవాలనిచూస్తున్న తాతా మధుపై ఇప్పకైనా చర్యలు తీసుకోని పార్టీని కనుమరుగు కాకుండా కాపాడాలని నాగరాజు బీఆర్ఎస్ అధినేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులను కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి గౌసుద్దీన్ కుర్చీల వితరణ



కారేపల్లి, ఏప్రిల్ 16(జనంసాక్షి) :
కారేపల్లి లోని బీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రానికి మైనార్టీ నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్ 10 కుర్చీలను వితరణ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో కూర్చీలు లేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న గౌసుద్దీన్ స్పందించి కూర్చీలను వితరణ చేశారు. నిర్భాగ్యులను, అనాథలను అక్కున చేర్చుకోని సేవలందించే గౌసుద్దీన్ అనే సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పేదల మహిళలకు చీరల పంపిణి, రంజాన్ పండుగల సందర్భంగా పేద ముస్లింలకు తోఫా, ప్రెస్‌క్లబ్‌కు కూర్చీలు వితరణ వంటి కార్యక్రమాలలు చేశారు. కరోనా సమయంలో ఇంటింటికి నిత్యావసర వస్తువులు పంపిణి చేసిన గౌసుద్దీన్ అందరి వాడుగా నిలిచాడు. గౌసుద్దీన్ సేవలను ప్రతి ఒక్కరు కొనియాడుతున్నారు. అంగన్‌వాడీ సెంటర్‌కు కూర్చీల వితరణ కార్యక్రమంలో టీచర్ రఘుపతి, మాజీ వార్డు సభ్యులు టంటం వెంకన్న, గ్రామపెద్దలు సమయ్య, షేక్ సద్దాం, బూది, ఖలిలుల్లాఖాన్, సుజాత తదితరులు పాల్గన్నారు.



## మల్లిగారి రాములు మృతి బాధాకరం..

చింతపల్లి ఏప్రిల్ 16(జనం సాక్షి)
మల్లిగారి రాములు మృతి చాలా బాధాకరం, వారి కుటుంబానికి తీరని లోటు అని తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి అన్నారు..చింతపల్లి మండలం,తీదేడు గ్రామానికి చెందిన మల్లిగారి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినాడు. ఆయన మృతి చాలా బాధాకరం,వారి కుటుంబానికి తీరని లోటు మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిని భార్య మల్లిగారి అలివేలుకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు...ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, సందే లక్ష్మయ్య, మల్లిగారి యాదయ్య, పల్లెటి నర్సింహ,సందే యేసు, చింతకుంట్ల రాకేష్, రొడ్డ శ్రీను,మల్లిగారి రామలింగం, సందే రామలింగం,రాశిక వెంకటేష్,సందే యాదయ్య, రాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### చెరువు పూడిక పనులు ప్రారంభించిన ఎంపీడీవో



నేరేడుచర్ల (జనంసాక్షి):
మండలంలోని చిల్లెపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద మంగళవారం చెరువు పూడికతీత కార్యక్రమాన్ని ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, ఎంపీఓ, ఏపీఓ శేఖర్, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కూలీలు పనులు చేపట్టారు.చెరువు మట్టిని రైతులు ఉచితంగా పొలాలకు తోలుకోవాల్సిందిగా వారు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ,పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్,తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లి పాఠశాల విద్యార్థులకు టీషర్టుల పంపిణి

### తల్లిదండ్రులను ఆభినందించిన ఉపాధ్యాయ బృందం

కారేపల్లి, ఏప్రిల్ 16(జనంసాక్షి) : చిన్నారి మొదటి పుట్టిన రోజున సందర్భంగా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. కారేపల్లికి చెందిన ఎన్‌ఆర్‌ఐ దంపతులు బానోత్ వంశీకృష్ణ -దివ్యశ్రీ లు తమ గారాల పట్టి మౌక్తిక నైరా పుట్టిన రోజును మంగళవారం కారేపల్లి మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్టలను చిన్నారి తాతయ్య నాయనమ్మ బానోత్ చిన్న కోటి-మంగమ్మ, ఎన్‌ఆర్‌ఐల మిత్రులు అంగోత్ రమేష్ చేతుల మీదిగా విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా హెచ్‌ఎం అజ్మీర వీరునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు వివిధ రూపాలలో చేయూత నందించటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కామల్ల సుందర్, అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ జబ్బా వెంకటలలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ఇంటింటి ప్రచారం..

చింతపల్లి ఏప్రిల్ 16(జనం సాక్షి)
నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో 48,49, బూత్ లో కోఆర్డినేటర్ రాష్ట్ర నాయకులు ధరణిపతి రమణారావు ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నారుమాళ్ళ వెంకటయ్య,కలగొని రాజు గౌడ్, బూత్ అధ్యక్షులు బొడ్డు గణేష్, అయితమోని శివ, సందే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వడగాడ్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - డాక్టర్ పుష్పలత

హుజూర్ నగర్, ఏప్రిల్ 16 (జనంసాక్షి):
ఎండలు వడగాల్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. మంగళవారం హుజుర్ నగర్ పట్టణంలో ఇటుక బట్టి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు. ఎండలో పనిచేయడం వల్ల శరీరంలో చెమట ద్వారా డిహైడ్రేషన్ జరుగుతుందనీ తద్వారా వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనీ చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం, మగతగా ఉండడం, పిట్స్ రావడం, పాక్షికంగా అపస్మారకస్థితి లోకి వెళ్ళడం వంటి వాటిని వడదెబ్బ లక్షణాలుగా గుర్తించాలన్నారు. ప్రజలు తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు, పల్ల రసాలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే, తలకు టోపి, గొడుగు, తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. మండల వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ఉపాధి హామీ పనులు జరిగే చోట ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, అత్యవసర పరిస్థితుల్లో 108 ను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ నూర్జహాన్ బేగం, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

